ప్రజాశక్తి
సోమవారం 11 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'బీమా'కు మంగళం

- రబీ పంటలకు ప్రీమియం
- సాగుదారులే చెల్లించాలని ఉత్తర్వులు
- రైతులకు భారంగా మారిన
- పంటల బీమా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కూటమి ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకానికి మంగళం పాడింది. రబీ పంటలకు ప్రీమియం సాగుదారులే చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకూ పంట పెట్టుబడి సాయం అందించలేదు. ఇప్పుడు ఉచిత పంటల బీమా పథకాన్ని ఎత్తివేసి ఆ భారం రైతులపైనే వేసింది. దీంతో కూటమి ప్రభుత్వ పాలనలో తమకు అప్పులు తప్ప ఆదాయం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో జిల్లాలోని 38 మండలాల పరిధిలో 3.92 లక్షల ఎకరాల్లో కంది, వరి ▶ 2లో

నిధులపైనే అందరి ఆశలు

- హామీల అమలుకు అవే కీలకం
- వెలిగొండకు రెండు వేల కోట్లు కేటాయిస్తేనే
- పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూపులు
- నేటి నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాలు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే రెండు సార్లు సమావేశాలు జరిగాయి. ఇపుడు బడ్జెట్ సమావేశాలు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి బడ్జెట్ లేదు. ఓటాన్‌బడ్జెట్‌తోనే ఇప్పటి వరకూ నెట్టకొచ్చారు. ఇపుడు కేటాయింపులు ఉంటాయి. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అందరి ఆశలూ నిధులపైనే ఉన్నాయి. అభివృద్ధి రథంముందుకు సాగాలంటే ఇపుడనిధులే కీలకం. ఐదేళ్ల నుంచి సంక్షేమ పథకాలకే నిధులన్నీ కేటాయిస్తున్నారు. వాటికోసం అష్టకష్టాలు పడి నిధులు సేకరించి ఖాతాల్లో వేసే కార్యక్రమాలే సాగాయి. దీంతో కీలకమైన అభివృద్ధి పథకాలు

ముందుకు సాగలేదు. ఇపుడు ప్రభుత్వం మారాక సంక్షేమంతో పాటు అభివృద్ధిపైనా దృష్టిసారించాలనే చర్చ ఉన్నప్పటికీ నిధుల కొరత వల్ల ఇప్పటి వరకూ ఏపనులు జరగలేదు. అన్ని చర్చల్లోనే ఉన్నాయి. జిల్లాలో నిధుల కేటాయింపుల కోసం అనేకం ఎదురు చూస్తున్నాయి. అందులో ముందుగా మూడు జిల్లాలకు ఆయుపట్టుగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు. ఇపుడు దీని వ్యయం రూ.10 వేల కోట్లకు చేరుతోంది. ఎప్పుడోపాతికేళ్ల క్రితం దీనికి శంకుస్థాపన చేయగా ఇప్పటికీ పూర్తికాలేదు. ఇప్పటి వరకూ రూ.6 వేల కోట్లు ఖర్చుపెట్టారు. ఇంకా రూ.4వేల కోట్లు కేటాయిస్తేగానీ పూర్తవ్వదు. తక్షణం మొదటి దశ కోసం రూ.2,500 కోట్లు వరకూ కేటాయించాల్సిఉంది. ఇటీవలే ప్రాజెక్టును మంత్రులు సందర్శించారు. నిధులు అవసరాలపై ఆరా తీశారు. మరోసారి దీనిపై సమీక్ష నిర్వహించి నిధులు కోసం ప్రయ త్నాలు చేయాలనే ఆలోచనలో జిల్లా నేతలున్నారు. మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి దీనిని ప్రతిష్టాత్మకంగానే తీసుకున్న ప్పటికీ భారీగా నిధులతో కూడుకున్నందున తర్జనభర్జన పడుతున్నారు. సిఎం చంద్రబాబు స్థాయిలో ఆలోచన పెడితేనే ఇది ముందుకు కదులుతుంది. పోలవరం తర్వాత వెలిగొండకే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. ఈ బడ్జెట్‌లో ఎన్నికోట్లు నిధులు కేటాయిస్తారో చూడాలి. వెలిగొండ కోసం జిల్లా ప్రజా ప్రతినిధులందరూ కలిసి ఒత్తిడి చేయాల్సి ఉంది. వీటితోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు సన్నాహాలు జరగాలి. నగరాల్లో చేపట్టిన టిట్కో ఇళ్లన్నీ నిలిచిపోయాయి. వాటికి నిధులు కేటాయించాలా?లేక ▶ 3లో

మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

మోడీ, బాబు పాలనలో ప్రజలపై భారాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ▲ పేజీ

మహాసభల లోగోను ఆవిష్కరిస్తున్న సిహెచ్. గంగయ్య

నవంబర్30, డిసెంబర్ ఒకటో తేదీల్లో సిపిఎం బాపట్ల జిల్లా ప్రథమ మహాసభలు

- లోగో ఆవిష్కరణ ▲ పేజీ

నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల

ప్రైవేటు చేతుల్లోకి మెడికల్ కళాశాల.?

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పశ్చిమ ప్రకాశానికి తీరని అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

మార్కాపురం ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది. వైద్య రంగం అట్టడుగున ఉంది. మెరుగైన వైద్యానికి వందలాది కిలోమీటర్ల దూరంలో మార్కాపురం ఉందని గత వైసిపి ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర వ్యాప్తంగా 17 కళాశాలలను అప్పటి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారు. అందులో మార్కాపురం ఒకటి. ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనువుగా ఉన్న రాయవరం సమీపాన 52 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. కనిగిరి, దర్శి, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల ప్రజలకు ఎటు చూసినా 60 కిలో మీటర్ల దూరంలో అందుబాటులో ఉండేలా స్థలాన్ని ఎంపిక చేశారు. గిద్దలూరు ప్రాంత వాసులకు రాయవరంలోని మెడికల్ కళాశాల సమీపానికి రైలు మార్గం కూడా ఉంది. మిగిలిన ప్రాంతాలన్నింటికీ జాతీయ రహదారులు అనుసంధానంగా ఉన్నాయి. రాయవరం వద్ద జాతీయ రహదారి-565 ఆనుకుని నిర్మాణం చేపట్టారు. కరోనా కాలంలో అప్పటి సిఎం వైఎస్.జగన్ పర్చువల్ విధానం ద్వారా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేశారు. రూ. 473 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. నిర్మాణ పనులను ▶ 2లో

తీరంలో పొంచి ఉన్న ప్రమాదం

- కార్తీకస్నానాల కోసం
- వేలాదిగా తరలివస్తున్న భక్తులు
- అనుమతి లేని చోట స్నానాలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కార్తీక మాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో భక్తులు, సాధారణ పర్యాటకులు సముద్రతీర ప్రాంతాలకు తరలివస్తున్నారు. బాపట్ల సమీపంలోని సూర్యలంక, చీరాల వాడరేవు, రామాపురం, పొట్టిసుబ్బయ్యపాలెం ప్రాంతాలలో సముద్ర స్నానాలు చేస్తున్నారు. తీరం ప్రాంతంలో బహూళ సంఖ్యలో రీసార్టులు ఏర్పాటు చేశారు. దీంతో చీరాల వాడరేవు నుంచి పొట్టిసుబ్బయ్యపాలెం వరకూ తీరం వెంబడి రహదారి ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి వాహనాల్లో పర్యాటకులు వస్తున్నారు. తమ ఇస్టానూసారం ఎక్కబడితే అక్కడ సముద్రంలో దిగుతున్నారు. హెచ్చరించే వారు లేకపోవడంతో వారు సముద్రపు అలలకు కొట్టుకు పోయే ప్రమాదం పొంచి ఉంది.

.సూర్యలంక సముద్రతీరంలో స్నానాలు చేస్తున్న పర్యాటకులు

గతంలో జిల్లా లోని తీరం వెంట పర్యాటకులు సముద్రంలో మునిగి మృతి చెందిన ఘటనలు వరుసగా చోటు చేసుకున్నాయి. దీంతో రెండు నెలల పాటు సముద్రస్నానాలు నిలిపివేశారు. అనంతరం రీసార్టు యజమానుల సహకారంతో తీరానికి వస్తున్న పర్యాటకుల కోసం తగిన రక్షణ చర్యలు తీసుకుంటూ నిర్ణయాలు చేశారు. తీరం వెంట సము స్నానాల కోసం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేశారు. నిర్ధేశించిన ప్రదేశాలలోనే పర్యాటకులు స్నానాలు చేసేలా చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతాల్లో గజఈతగాళ్ళు, పోలీసులు ఉండి సముద్రంలోకి హెచ్చరించి సముద్రం లోపలికి వెళ్ళకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. సెలవు రోజుల్లో అదనపు పోలీసులను తీరం వెంట నియమించి పర్యాటకుల రక్షణ చర్యలు చేపట్టారు.ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో నిత్యం భక్తులు వస్తున్నారు. తీరయిుఎ కార్తీక సమారాధనలు, వనభోజనాలు నిర్వహిస్తున్నారు.

అలల తాకిడి తెలియక..

గతంలో జరిగిన ఘటనలు ▶ 2లో

'బీమా'కు మంగళం

(మొదటిపేజీ తరువాయి)

మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న, వేరు శనగ, పప్పుశనగ, ఆముదం, ఉల్లి తదితర వంటలు వేయాల్సి ఉంది.ఆ పంటలకు రైతులే బీమా ప్రీమియం చెల్లించాలని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

గత వైసిపి పాలనలో..

గత వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసింది. గత ఐదేళ్లకాలంలో ఒక్కొక్క రైతుకు పెట్టుబడి సాయంగా ప్రతి ఏటా రూ.13,500 చొప్పున అందించింది. గ్రామ సచివాలయాలకు అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు, కల్తీలేని రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు సరఫరా చేసింది. ప్రభుత్వమే ఆయా పంటలకు ఉచితంగా బీమా చెల్లించింది. అతివృష్టి, అనావృష్టి కారణంగా పంట నష్టం సంభవిస్తే ఆయా సీజన్‌లోనే పంట నష్టపరిహారం చెల్లించింది. వివిధ పంటల్లో రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. విత్తనాలు, రసాయన ఎరువుల నాణ్యతను పరిశీలించుకునేందుకు ప్రతి నియోజకవర్గం కేంద్రంలో అగ్రిల్యాబ్‌లు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..

ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చింది. రబీ సీజన్ వచ్చినా పెట్టుబడి సాయం అందలేదు. ఎన్నికల ముందు ఏడాదికి రూ.20 వేల చొప్పున రైతులకు సాయం అందిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో అమలైన రైతు భరోసా పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా మార్పు చేశారు. మరో నెల రోజుల్లో వరి కోతలు ప్రారంభమవుతున్నాయి. అప్పటి నుంచి పంట నూర్పిడి వరకూ ఒక్కో ఎకరానికి రూ.10 వేలు చొప్పున ఖర్చు చేయాల్సి ఉంది. పెట్టుబడి సాయం మాత్రం మంజూరు చేయలేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

డిసెంబర్ 15 లోపు ప్రీమియం చెల్లించాలి

ప్రభుత్వ ఆదేశాల మేరకు హెక్టారు శనగ పంటకు రూ.210, ఉల్లికి రూ.112, వేరుశనగకు రూ.80, జొన్నకు రూ.50, మినుముకు రూ.49 చొప్పున డిసెంబర్ 15 లోపు బీమా ప్రీమియం చెల్లించాలి. ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి రబీ సీజన్ ప్రారంభమైంది. సీజన్ ప్రారంభమై నెల రోజులుగా దాటినా ఇప్పటి వరకూ ఈ క్రాప్ నమోదు ప్రక్రియ ప్రారంభం కాలేదు. జిల్లాలో ఖరీఫ్ పంటల కంటే రబీ పంటలకు ఉచిత పంటల బీమా అవసరం. రబీలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎక్కువ శాతం పంట నష్టం సంభవిస్తుంది. ఇలాంటి సమయంలో ఈ పంట నమోదు ఆధారంగానే పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వర్తిస్తుంది. ఈ ఏడాది ఖరీఫ్ పంటలకు ప్రీమియం చెల్లిస్తామని, రబీ పంటలకు రైతులే ప్రీమియం కట్టుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం రెండు సీజన్‌లలో రైతులకు ఉచిత పంటల బీమా వర్తింపజేసింది. కూటమి సర్కార్ ఖరీఫ్ పంటలకే ఉచిత పంటల బీమా వర్తింప చేసి రబీ పంటల బీమా భారం రైతులపై మోపనుండటంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు నష్టపోయేది రబీలోనే

పి రాములు నాయక్, రైతు, చెర్లోతండా

ఎకరాకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకూ పెట్టుబడులు పెట్టి రబీలో పంటలు సాగు చేస్తున్నాం. పంట చేతికొచ్చేంత వరకూనమ్మకం ఉండదు. ప్రతియేటా రబీలో నష్టపోతూనే ఉన్నాం. గత ప్రభుత్వ పాలనలో పంటలు నష్టపోయిన సమయంలో ఎంతో కొంత నష్టపరిహారం అందేది. ఈ ఏడాది రబీలో పంటలకు బీమా రైతులనే చేసుకోమంటున్నారు. ఇది రైతులకు భారంగా మారనుంది. రబీ పంటలకు ప్రభుత్వమే బీమా సౌకర్యం కల్పించాలి.

ఉచిత బీమా వర్తింపజేయాలి

ఆర్ తిరుపతి నాయక్, రైతు, మూలమడుగు తండా

గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఉచిత పంటల బీమా వర్తింపజేసింది. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించింది. పంట నష్టం సంభవిస్తే నష్ట పరిహారం అందించి ఆదుకుంది. అయితే కూటమి ప్రభుత్వం పంటల బీమాకు సంబంధించి ప్రీమియం మొత్తాన్ని రైతులే చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రైవేటు చేతుల్లోకి మెడికల్ కళాశాల..?

(మొదటిపేజీ తరువాయి)

మెగా ఇంజినీరింగ్ సంస్థ దక్కించుకుంది. ఇప్పటి వరకు 30 శాతం వరకు పనులు జరిగాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జగన్ అధికారాన్ని కోల్పోయాడు. సిఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు.

టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మార్కాపురం సమీపంలోని రాయవరం గ్రామం వద్ద జరుగుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నిర్మాణ పనుల నుంచి మెగా ఇంజినీరింగ్ సంస్థను తప్పుకోవాలని ప్రభుత్వం సూచించినట్లు సమాచారం. దీంతో ఆ కంపెనీ తమ సామగ్రిని తీసుకెళ్లింది. మొత్తానికి మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పుకోందనేది సమాచారం. దీన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు సైతం ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాల నిర్మాణం, నిర్వహణ ఉంటుందని చెబుతున్నారు. దీంతో కళాశాల నిర్మాణం ప్రైవేటు పరం కానుందనే ప్రజల అనుమానాలకు బలం చేకూరుతోంది.

తీరంలో పొంచి ఉన్న ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలిస్తే సముద్రపు అలల తాకిడికి కొట్టుకు పోయి మరణించిన యువకులకు సముద్రం గురించి సరైన అవగాహన లేక పోవడమే కారణంగా తెలిసింది. ఎగిసి పడుతున్న అలలను చూస్తూ లోపలికి వెళతున్న యువకులు అలలు ముందుకు వచ్చి వెనక్కు వెళ్ళే సమయంలో లోనికి వెళ్లి మరణించారు. కార్తీక మాసంలో అధిక సంఖ్యలో యువకులు తమ కుటుంబాలతో కలిసి తీరానికి వస్తున్నారు. కుటుంబ సభ్యులు ఒడ్డున ఉన్నప్పటికి సముద్రస్నానానికి వెళ్ళిన యువకులు అలలతో ఆడుతూ లోపలికి వెళ్ళి కొట్టుకు పోయి మరణించారు. కొందరు యువకులు తాగిన మైకంలో సముద్రం లోకి వెళ్ళి మరణించిన ఘటనలు ఉన్నాయి.

రెండు నెలల క్రితం పర్యాటకుల రక్షణ కోసం తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం గాలిలో కలిసిపోయాయి. తీరంలో ఎక్కడ బడితే అక్కడ యువకులు స్నానానికి దిగుతున్నారు. సూర్యలంక నుంచి వాడరేవు, రామాపురం,పొట్టిసుబ్బయ్యపాలెం వరకూ సముద్రంలోకి దిగుతున్నారు. కొత్తగా వచ్చిన మద్యం షాపులకు అనుబంధంగా తీరంలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. యువకులు అక్కడ మద్యం తాగి సముద్రంలో దిగుతున్నారు.అయినప్పటికీ పట్టించుకునే వారే కనిపించడం లేదు.

హెచ్చరిక బోర్డులు పెట్టాలి

సముద్ర స్నానాలకు వచ్చిన వారు అలల తాకిడి కొట్టుకుపోయి మృతిచెందిన తర్వాత హడావిడి చేయడం కాకుండా పర్యాటకులు నిర్ధేశించిన ప్రదేశాలలోనే సముద్రస్నానాలు ఆచరించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. సముద్రపు అలల గురించి అవగాహన కల్పించాల్సిఉంది. తీరంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉంటుంది. రీసార్టుల యాజమాన్యాలు కూడా బాధ్యత తీసుకుని తమ వద్దకు వస్తున్న వారికి అవగాహన కల్పిస్తే ఉపయోగ కరంగా ఉంటుంది. సముద్రం తీరం వెంట రద్దీ రోజులు, వేళల్లో పోలీసు గస్తీ కోసం మెబైల్ టీమ్‌లు ఏర్పాటు చేసి తీరం వెంబడి మద్యం తాగకుండా చర్యలు చేపడితే మరణాలను కొంత మేర తగ్గించవచ్చు.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 118/2024

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు జవహార్‌నగర్ బ్రాంచి, మార్కాపురం రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, మార్కాపురం .... వాది

వర్సెస్

1) చీతిరాల లక్ష్మినారాయణ
2) కండె చిన్న మునీశ్వరయ్య .... ప్రతివాదులు

అడ్రసు

డి1) చీతిరాల లక్ష్మినారాయణ, తండ్రి: సుబ్బారావు ఇంటి నెం: 10-488, వివేకానంద స్కూల్ వీధి, మార్కాపురం.

డి2) కండె చిన్న మునీశ్వరయ్య, తండ్రి: నాగిశెట్టి ఇంటి నెం: 10-557, 10వ వార్డు, మార్కాపురం

ఈ నెంబరు వాది దావా ప్లెయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసినందున సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 25-11-2024వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 25-11-2024

వై.వెంకటేశ్వరరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

దర్శి గ్రామకాపురస్తుడు ఉప్పు లక్ష్మణరావు తండ్రి నారయ్యకు చెందిన దర్శి లోని గ్రామ సర్వే నెంబరు 747/4 ఏ దాఖలా ప్లాట్ నెంబరుబి 20 గల 210 చదరపు గజాల ఖాళీ స్థలమును దర్శి సబ్ రిజిస్టర్ నెంబరు 6319/2016 విక్రయ రిజిస్ట్రేషన్ దర్శి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చేసుకుని ఉన్నాము దానికి సంబంధించిన డాక్యుమెంట్ ఇటీవల కాలంలో దర్శి లోని గడియార స్తంభం సెంటర్ కు ఫోటో స్టాట్ కోసం తెస్తుండగా పోయినది అది కనిపించనందున డాక్యుమెంట్ దొరికినవారు ఈక్రింది నెంబర్‌కు తెలియపరచాలి ఫోన్ నెంబర్ 9177387958

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 117/2024

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు జవహార్‌నగర్ బ్రాంచి, మార్కాపురం రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, మార్కాపురం .... వాది

వర్సెస్

1) కశ్శెట్టి వెంకట సత్యనారాయణ
2) కండె చిన్న మునీశ్వరయ్య .... ప్రతివాదులు

అడ్రసు

డి1). కశ్శెట్టి వెంకట సత్యనారాయణ, తండ్రి: వెంకట వెలుగొండస్వామి, ఇంటి నెం: 3-398-ఎ, అరవిందఘోష్ వీధి, మార్కాపురం.

డి2)కండె చిన్న మునీశ్వరయ్య, తండ్రి: నాగిశెట్టి ఇంటి నెం: 10-557, 10వ వార్డు, మార్కాపురం

ఈ నెంబరు వాది దావా ప్లెయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసినందున సదరు దావాలో మీఆక్షేపణలు తెలుపుకొనుటకు 25-11-2024వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 25-11-2024

వై.వెంకటేశ్వరరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్డి గారి కోర్టులో

I.A.No.175/2024
IN
O.S.No. 123/2016

ఆదెన వెంకట శేషమ్మ .... పిటీషనర్/వాది

Vs.

రాగినబోయిన సుబ్బులు (died) & ఇతరులు .... రెస్పాండెంట్స్

ప్రకటన.

To: R-4 to R-6

1. రాగినబోయిన తిరుమల D/o లేట్ శ్రీనివాసరావు
2. రాగినబోయిన సుమలత D/o లేట్ శ్రీనివాసరావు
3. రాగినబోయిన శేషమ్మ W/o లేట్ శ్రీనివాసరావు

అందరి నివాసం: నాతాని వెంకటస్వామి టవర్స్, మేదరమెట్ల రోడ్, అద్దంకి పట్టణం మరియు మండలం, బాపట్ల జిల్లా.

పై దావాలో చనిపోయిన రెండవ ప్రతివాది యొక్క వారసులు గా మిమ్మల్ని చేర్చమని దాఖలు చేసిన పై నంబరు పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు పిటీషన్ లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ ఫిటీషన్ ను తేది. 28-11-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై పైపిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై పిటిషన్ ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 28-11-2024

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి, బి.యస్.సి., బి.యల్.,
పిటీషనర్ తరపు న్యాయవాది,అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్డి గారి కోర్టులో

O.S.No.276/2023

బల్లి వెంకటరత్నం ...వాది

Vs

కొట్టు కోటయ్య & ఇతరులు .. ప్రతివాదులు

ప్రకటన.

To ప్రతివాదులు 5, 7, & 8.

1) మైలవరపు సుజాత W/o వేంకటేశ్వర్లు,(D5) R/o డోరు నెం.3-33, వాసెపల్లిపాడు గ్రామం, టంగుటూరు (మండలం,) ప్రకాశం (జిల్లా.)
2) సాలి రమాదేవి W/o నరసింహ, (D7) R/o డోరు నెం.2-4-236, నేతాజీ కాలని, ఒంగోలు సిటీ, ప్రకాశం జిల్లా.
3) కండే స్రవంతీ W/o బాబురావు, (D8) Native of కందుకూరు టౌన్, ప్రస్తుత నివాసం, డోరు. నెం-9-54, త్రోవగుంట గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

వాది మీ పై దాఖలు చేసిన పై దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు ఈ ప్రకటన ద్వారా కోర్టువారు నోటీసులు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావా ను తేది. 05-12-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారా గాని హాజరై పై దావా లో మీ ఆక్షేపణలను తెలియ జేయవలెను. లేని ఏడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 05-12-2024

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు.
అద్దంకి

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం: 21/2019
ఇన్
ఓ.ఎస్.నెం: 30/2014

కొత్తా నాగేశ్వరరావు .... డి.హెచ్.ఆర్

వర్సెస్

శేగు వెంకటేశ్వర్లు .... జె.డి.ఆర్

వేలం ప్రకటన

పై నెంబరు ఇ.పి. షెడ్యూలులోని ఐటమ్ నెం: 2 ఆస్థిని డి.హెచ్.ఆర్ బాకీ రాబట్టు నిమిత్తం ఘనమైన కోర్టులో తేదీ: 25-11-2024 ఉదయం 10:30 గంటలకు బహిరంగ వేలం వేయుటకు కోర్టు వారు నిర్ణయించడమైనది. ఈ బహిరంగ వేలంలో పాల్గనదలచిన వారు వేలంలో పాల్గోనవచ్చును.

ఐటమ్ నెం: 2 షెడ్యూలు: ప్రకాశం జిల్లా మార్కాపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ లోని గిద్దలూరు సబ్ డిస్ట్రిక్ట్ లోని గిద్దలూరు నగర పంచాయతీ లోని సర్వే నెం: 693/2బి, 693/2సి, 694/2 మరియు 694/3 లోని ఎ॥ 3-36 సెం॥ పైకి 2,805 చ.గజాల స్థలం లోని రెండు అయిటములు లోని ఇంటికి డోర్ నెం: 8-17 -49/43క్యు మరియు ఎస్సార్ కంపెనీ మేనేజింగ్ చేయు వెంకట ఏజెన్సీస్ పేరుగల పెట్రోల్ బంకు కలిపి రెండింటికి ఒకటే హద్దులు.

తూర్పు : శీలం శ్రీనివాసరెడ్డి మరియు శీలం రమణారెడ్డి గార్ల స్థలాలు.

దక్షిణం : నంద్యాల నుండి ఒంగోలు పోవు ఆర్ అండ్ బి రోడ్డు.

పడమర : మాగం సుబ్బారెడ్డి పొలము

ఉత్తరం : జె.డి.ఆర్ అయిన శేగు వెంకటేశ్వర్లు గారి మిగిలిన పొలము

తూర్పు-పడమర : 153 అడుగులు.

ఉత్తరం- దక్షిణం : 165 అడుగులు కొలతలు గల 2,805 చ.గజాల స్థలం.

డి.హెచ్.ఆర్ విలువ: రూ. 50,00,000/-

అమీనా విలువ రూ. 75,00,000/-

వేలం తేదీ: 25-11-2024

ఫరధర్ హియరింగ్ తేదీ: 02-12-2024

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఎస్.షహనాజ్ బేగం
డి.హెచ్.ఆర్ తరపున అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

ప్రజాశక్తి 3
సోమవారం 11 నవంబరు 2024

దోర్నాలలో అఘోరి ప్రత్యక్షం

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

మహిళా అఘోరి

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న మహిళా అఘోరి పెద్దదోర్నాలలో ప్రత్యక్షమైంది. శనివారం రాత్రి శ్రీశైలం వెళ్లేందుకు దోర్నాల వచ్చింది. అప్పటికే రాత్రి తొమ్మిది గంటలు కావడంతో గణపతి చెక్‌పోస్ట్ వద్ద నిలిపివేశారు. ఫారెస్ట్ అధికారులు శ్రీశైలం వెళ్లేందుకు అనుమతి నిరాకరించడంతో అక్కడే కారులోనే నిద్రించి ఆదివారం తెల్లవారు జామున శ్రీశైలం బయలుదేరి వెళ్లింది. విషయం ప్రజలకు తెలియడంతో ఆమెను చూసేందుకు తండోపతండాలుగా అక్కడికి చేరుకున్నారు.

అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాలు

రేషన్ షాపుపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఓమ్మెవరం గ్రామంలోని 43వ నెంబరు రేషన్ షాపుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. షాపులో 61 బస్తాలు తేడాలు ఉండటంతో 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన బియ్యం బస్తాలను పంచాయతీ కార్యాలయానికి తరలించి ఇన్‌ఛార్జి విఆర్‌వో సుబ్బరామయ్య ఆధీనంలో ఉంచారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్యలక్ష్మి, ఫుడ్ ఇన్‌స్పెక్టరు బి.గుణవంశీ పాల్గొన్నారు.

ఫోక్సో కేసుపై విచారణ

ప్రజాశక్తి-టంగుటూరు

కారుమంచిలో చిన్నారిపై జరిగిన లైంగిక దాడి కేసులో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు సమాచారం. కారుమంచి గ్రామంలో నమోదయిన పోక్సో కేసుపై విచారించడానికి ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, శింగరాయకొండ సిఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ నాగమల్లీశ్వరరావు, గర్ల్‌చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి మాధవీ లత, మహిళా ఎస్ఐ అనిత, పాఠశాల హెచ్‌ఎం రవి పోక్సో కేసును విచారించారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుంటుందని ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ అన్నారు. ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన పారా హరికృష్ణకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.3.5 లక్షల చెక్కును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అన్ని సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు.

పెళ్లి బస్సును ఢీకొన్న లారీ

ఏడుగురికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

బోల్తా పడిన బస్సు

బస్సును ఢీకొని ధ్వంసమైన లారీ ముందుభాగం

ఆగి ఉన్న పెళ్లి బస్సును లారీ ఢీకొన్న ప్రమాదంలో ఏడుగురికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని మిట్టమీద పల్లి గ్రామ సమీపంలోని అనంతపురం - అమ రావతి జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు.. పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణంలో జరుగుతున్న పెళ్లికి నంద్యాల జిల్లా, కోవెలకుంట్ల మండలం, బీజంవేముల గ్రామానికి చెందిన పెళ్లి బృందం అమ్మ కనకదుర్గ ట్రావెల్స్ బస్సులో నరసరావుపేటకు బయలుదేరింది. మిట్టమీదపల్లి గ్రామ సమీపంలోకి రాగానే బస్సులోని పలువురు ప్రయాణికులు కాలకృత్యాలు కోసం బస్సును ఆపారు. ఈ క్రమంలో బస్సు వెనక నుంచి వస్తున్న లారీ ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును ఢీకొట్టడంతో బస్సు పంట పొలాల్లో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ఏడు మందికి స్వల్ప రక్త గా యాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన వాహనదా రులు, స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన మార్కాపు రం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్సను అందించారు. ఘటన గురించి సమా చారం అందుకున్న మార్కాపురం గ్రామీణ ఎస్ఐ అంకమ్మ రావు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అం కమ్మరావు తెలిపారు. గాయపడిన వారందరికీ స్వల్ప గా యాలు కాగా ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం జరగకపో వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సిపిఎం ప్రజాపోరును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-రాచర్ల

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా రాష్ట్ర స్థాయిలో అన్ని మండల కేంద్రాల్లో సిపిఎం అధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహస్తున్నట్లు, అందులో భాగంగా నవంబరు 14న రాచర్ల మండల తహసీల్దారు కార్యాలయం వద్ద రాచర్ల మండల సిపిఎం పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు టి.ఆవులయ్య, డి.థామస్‌లు తెలిపారు. సీపీఎం ప్రజాపోరు ప్రచారంలో భాగంగా ఆదివారం రాచర్ల మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలను కలుసుకుని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను వివరించి వాటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ వినియోగదారులపై మోపనున్న రూ.20 వేల కోట్ల అదనపు విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, విశాఖ ఉక్కు ప్రవేటీకరణ ఆపాలని, రాజ్యాంగ వ్యతిరేక జమిలి ఎన్నికలు రద్దు చేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాచర్ల మండల ప్రజానీకం అత్యధికంగా పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు జి.పాపయ్య, పి.రాజశేఖర్, డివిఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

14 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు యర్రగొండపాలెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. పుల్లలచెరువు మండలంలోని మానేపల్లి గ్రామంలో వైఎస్సార్ విగ్రహం దగ్గర చిన్నపురెడ్డి వెంకటరెడ్డి అనే వ్యక్తి 14 మద్యం బాటిళ్లు కలిగి ఉండటాన్ని గుర్తించి దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం బాటిళ్లతో పాటు చిన్నపురెడ్డి వెంకటరెడ్డిని కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కంభం రూరల్: పట్టణంలో అక్రమ మద్యం విక్రయి స్తున్న ఓ వ్యక్తి నుంచి 26 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.నరసింహరావు తెలిపారు.

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టులో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాప్‌పై స్పెషల్ స్క్వాడ్ అధికారులు దాడులు నిర్వహించి 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ సైమన్ తెలిపారు.

కురిచేడు: అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి నుంచి ఎక్సైజ్ అధికారులు 15 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని పడమర వీరపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న మోతుకూరి మురళీ కృష్ణ అనే వ్యక్తి దగ్గర 15 మంద బాటిళ్లు ఉండటంతో అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

నిధులపైనే అందరి ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

గతంలో చేపట్టిన కాంటాక్టర్‌తోనే పూర్తిచేయిస్తారా? అనేది స్పష్టత లేదు. టిట్కో ఇళ్ల పనులు మొదలు కావాలి. ఇళ్లస్థలాలూ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇస్తామని ప్రకటించారు. జగనన్న కాలనీలు పేరుతో చేపట్టినవి సగం కూడా పూర్తికాలేదు. ఇచ్చే నిధులు ఎందుకూ చాలనందున నిర్మాణాలు నిలిచిపోయాయి. బిల్లులు రాలేదంటున్నారు. ఇంకా నగరాల్లో డ్రైనేజీలు, రహదారులు, కాలువల ఆధునీకరణ, పార్కులు,కనీస సౌకార్యల కల్పనకు నిధులు అవసరం ఉంది. ఇటీవల పల్లెపండుగ పేరుతో కొన్ని సిమెంట్ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. రహదారులపై ఉన్న గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. ఒంగోలు-కర్నూలు రహదారి విస్తరణ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. జిల్లాలో పశ్చిమ ప్రాంతానికి వెళ్లే ఈరహదారిపై నేతలు దృష్టిసారించాలి. వీటితోపాటు పలుశాఖల్లో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. రహదారులశాఖ, పంచాయతీరాజ్ శాఖల్లో బిల్లులు ఇవ్వాలి. తాగునీటి సరఫరా బిల్లులూ ఆగాయి. నీరుచెట్టు బిల్లులు రూ.37 కోట్లు వరకూ ఉన్నాయి. సచివాలయవ్యవస్థ వచ్చాక కొత్తగా నిర్మించిన భవనాలకు బిల్లులు కోట్లలోనే ఉన్నాయి. మార్కాపురంలో రిమ్స్ పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రులన్నీ అస్థవ్యవస్తంగా మారాయి. మరమ్మతులు కూడా లేవు. చేపట్టిన పనుల తాలూకు బిల్లుల కోసం కాంటాక్టర్లు , నాయకులు ఎదురుచూస్తున్నారు. ఏదేమైనప్పటికీ అన్నిటికీ ఇపుడు నిధుల కేటాయింపులే కీలకంగా మారాయి. జిల్లా నేతల సత్తా ఏమిటో నేడు బడ్జెట్ కేటాయింపుల్లో తేలనుంది.

మృతి చెందిన లింగమ్మ

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన యర్రగొండపాలెం మండలంలోని మెట్టబోడుతాండా సమీపంలో ఆదివారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. పల్నాడు జిల్లా నాగార్జున సాగర్ సమీపంలోని అనకు గ్రామానికి చెందిన లింగమ్మ (60) అనే మహిళ మరో ఇద్దరితో మోటారు సైకిల్‌పై వస్తున్నారు. లింగమ్మ బైక్‌పై మధ్యలో కూర్చొని మండలంలోని వెంకటాద్రిపాలెం పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ చెంచు గూడేనికి వస్తున్నారు. అయితే యర్రగొండపాలెం నుంచి మాచర్ల వైపు వస్తున్న మరో స్కూటీ వేగంగా మోటారు సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిలో లింగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చేర్పించి చికిత్సలు అందించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. మిగిలిన వారికి చిన్న చిన్న గాయాలు మినహా ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఎస్ఐ పి.చౌడయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విరిగిపడిన విద్యుత్ స్తంభం

ట్రాక్టర్ ఢీకొని విరిగిపడిన స్తంభం

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-పామూరు

ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరిగి పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో ఘోర ప్రమాదం తప్పినట్లయింది. ఈ ప్రమాదంలో పామూరు పట్టణంలోని పాత మిల్లుకు వెళ్లే దారిలో కరెంటు స్తంభం రోడ్డుపై పడిపోయింది. ఆదివారం రోడ్డు నిర్మాణం పనులకు మట్టి తోలుతున్న ట్రాక్టర్ కరెంటు స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ధాటికి స్తంభం విరిగిపడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ఆ ప్రాంత వాసులు తెలిపారు. విద్యుత్ స్తంభం రోడ్డుకు అడ్డంగా పడిపోవటంతో వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. అధికారులు స్పందించి వెంటనే కొత్త స్తంభం వేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

కారు ఢీకొని గేదెలు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని శానంపూడి రోడ్డు సమీపంలో ఆదివారం రాత్రి కారు గేదెలను ఢీకొనడంతో రెండు గేదెలు మృతి చెందిన సంఘటన జరిగింది. బాలాజీ నగర్‌లో నివాసముంటున్న పెద్దనబోయిన గోపి అనే రైతుకు చెందిన రెండు గేదెలు పొలంలోకి వెళ్లి మేతమేసి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో జాతీయ రహదారి దాటుతుండగా గుడ్లూరు మండలం చేవూరు నుంచి మంగళగిరి వెళ్తున్న కారు గేదెలను ఢీకొట్టింది. కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు ఎలాంటి గాయాలు కాలేదు. అయితే ఈ ప్రమాదంలో రెండు గేదెలు మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ సుమారు రూ.లక్ష ఉంటాయని రైతు గోపి తెలిపారు. రెండు గేదెలు మృతి చెందడంతో గోపి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఘటన స్థలాన్ని హైవే పోలీసులతోపాటు శింగరాయకొండ పోలీసులు సందర్శించి ఏఎస్ఐ ఎస్ఏ బేగ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు.

పేటేరులో సభ్యత్వ నమోదు చేస్తున్న టీడీపీ నాయకులు

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - రేపల్లె

తెలుగుదేశం సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు పొందవచ్చని మాజీ ఉపసర్పంచ్ ఆరేపల్లి వీరబాబు సూచించారు. మండలంలోని పేటేరు గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదును ఆదివారం నిర్వహించారు. రూ.100 సభ్యత్వంతో రూ.5లక్షల భీమా సౌకర్యం కల్పించేలా రూపొందించినట్లు చెప్పారు. రూ.లక్షతో శాశ్వత సభ్యత్వం పొందేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పార్టీ కార్యకర్తలకు లబ్ది చేకూరేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. కార్యక్రమంలో ఆరేపల్లి నాగరాజు, గోలి రామ శేషగిరిరావు, శాస్త్రి పూర్ణ, పడవల శంకర్, డోకు శ్రీను, లూతర్ రాంబాబు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కరపత్ర ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం

17న విశ్వబ్రాహ్మణ వన సమారాధన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు, అద్దేపల్లి బాల కోటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 17న భట్టిప్రోలు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన జరుగుతుందని కార్పెంటర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కోడూరు వెంకటేశ్వరరావు తెలిపారు. దేవస్థానం ప్రాంగణంలో కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో చేరుకూరి శ్రీనివాసరావు, పామర్తి లింగాచారి, జాలాది పవన్, నూతలపాటి రత్నాకరరావు, కన్నెగంటి చెన్నకేశవరావు, వెల్లటూరు సువర్ణాచారి పాల్గొన్నారు.

బాధితులకు సహాయం చేస్తున్న ఉపాధ్యాయులు

వరద బాధితులకు సహాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదలంక గ్రామంలో 350 వరద బాధిత కుటుంలకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చీరలు, బెడ్ షీట్లు, లుంగీలు, రగ్గులు ఆదివారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో వరద బాధితులకు అన్ని విధాలు అండగా ఉండి సహాయ సహకారాలు అందించినట్లు రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిలక ఆగస్టస్ బాబు, న్యాయవాది అంబేద్కరిస్టు దారం సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శులు దర్శి భాస్కరరావు, చిలకా సుధాకర్, గుంటూరు, పల్నాడు, కృష్ణ జిల్లాల అధ్యక్షులు కుంభా వీరాంజనేయులు, వంగూరి అశోక్ కుమార్, డి అశోక్ కుమార్, పచ్చిగల శేఖర్, బుర్రి సత్యనారాయణ పాల్గొన్నారు. పెదలంక సర్పంచ్ వేములపల్లి వీరాంజనేయులు, వేములపల్లి కుమార్ పాల్గొన్నారు.

కేజిబివి విద్యార్థినుల ఆకలి కేకలు

- ఉదయం టిఫిన్ 11గంటలకు పెట్టిన అధికారులు
- సిలిండర్లు తెచ్చుకోవడంలో హాస్టల్ వార్డున్ నిర్లక్ష్యం
- చైల్డ్‌వెల్ఫేర్, ఫుడ్ కమిషనర్ హెచ్చరించినా మారని తీరు
- కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేపట్టిన అధికారులు

ప్రజాశక్తి - చీరాల

కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. ఉదయం పెట్టాల్సిన అల్పాహారం 11గంటలు దాటాక ఏర్పాటు చేయటంతో విద్యార్థులు ఆకలితో అలమటించిపోయారు. ఆర్థిక స్థోమత లేని పేదలు తమ పిల్లలను చదివించుకునేందుకు ప్రభుత్వ హాస్టల్లో చేర్పిస్తే అన్ని వసతులతో పాటు నాలుగు అక్షరాలు నేర్చుకుని విద్యావంతులు అవుతారని తల్లిదండ్రులు ఆశపడుతున్నారు. తల్లిదండ్రుల ఆశలపై నిర్లక్ష్యపు అధికారులు నీళ్ల చల్లుతున్నారు. వంట గదిలో గ్యాస్ సిలిండర్ అయిపోతుందని తెలిసినా హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం కారణంతో విద్యార్థులకు ఆకలి తప్పలేదు. మండలంలోని ఈపురుపాలెం కాలువ కట్ట వద్ద ఉన్న కేజీబివి హాస్టల్ 200 మందిపైగా విద్యార్థినులు చదువుకుంటున్నారు. ఆదివారం ఉదయం విద్యార్థులకు టిఫిన్ సమయానికి అందలేదు. శనివారం రాత్రే గ్యాస్ సిలిండర్లు కాళీ అవ్వడం, నిల్వ సిలెండర్లపై ముందస్తు జాగ్రత్త లేకపోవటంతో విద్యార్థులకు సమస్య తలెత్తింది. విషయం తెలుసుకున్న పలువురు మీడియా ప్రతినిధులు హాస్టల్‌కు చేరుకొని సిబ్బందిని ప్రశ్నించడంతో పూర్తి విషయం వెలుగులోకి వచ్చింది. ఎస్ఓ సుజాత స్థానికంగా లేకుండా దూర ప్రాంతంలో నివాసం ఉండటం వలన హాస్టల్ సమస్యపై సకాలంలో స్పందించటం లేదు. విద్యార్థుల అవస్థను జిల్లా

భోజనం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థినులు

ఉన్నత అధికారుల దృష్టికి మీడియా ప్రతినిధులు తీసుకు వెళ్లారు. దింతో కలెక్టర్ వెంకట మురళి స్పందించారు. అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ లక్ష్మి కుమారి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి చారులతను హాస్టల్ పరిస్థితులపై విచారణకు ఆదేశించారు. అల్పాహారం ఆలస్యమైతే విద్యార్థులకు ఏదైనా కొని తీసుకువచ్చి పెట్టాలన్నారు. హాస్టల్ ఎస్ఓ సుజాతకు ఈ నెల 8నే గ్యాస్ అయ్యిపోయేలా ఉందని చెప్పినట్లు సిబ్బంది విచారణలో అధికారుల ద్రుష్టికి తీసుకు వచ్చారు. గ్యాస్ కూడా బుక్ చేశామని రావటం ఆలస్యం కావటంతో సమస్య వచ్చిందని తెలిపారు. అదే సమయంలో గ్యాస్ బండి రావటంతో తిరిగి వంట ప్రారంభించారు. ఇటీవల చైల్డ్ వెల్ఫేర్ అధికారులు హాస్టల్ పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి ఆ హాస్టల్‌లో కుళ్ళిన కూరగాయలు వంటకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. హాస్టల్ నిర్వాహకులు తమ పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించి సమస్య లేకుండా సంరక్షించాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేస్తున్న అధికారులు

కలెక్టర్‌కు నివేదిక అందజేత

కేజీబీవీలో గ్యాస్ అయిపోవడం వల్ల విద్యార్థులకు అల్పాహార విషయంలో కలిగిన అసౌకర్యంపై కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలతో ఎపిసి లక్ష్మి కుమారి, జిసిడిఓ చారులత విచారణ చేపట్టి పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. గ్యాస్‌ను వెంటనే తెప్పించి విద్యార్థులకు అల్పాహారమైన చపాతీలను అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూసుకోవలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.

సిలిండర్‌ను హాస్టల్లోకి తీసుకెళ్తున్న సిబ్బంది

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - బల్లికురవ

వ్యవసాయ రంగం అనేక సమస్యలతో కునారిల్లుతుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు అన్నారు. రైతు సంఘం మండల నాయకులు నాగబోయిన సింగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ వ్యవసాయానికి అవసరమైన సాగునీరు సక్రమంగా అందక చివరి భూముల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డిఎపి తగినంత దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎక్కువ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని చెప్పారు. రైతుకు పెట్టుబడి సాయం రూ.20వేలు ఇస్తామన్న వాగ్దానం ప్రకటనలకే పరిమితమైందని అన్నారు. ఈ ఏటికి లేదని తేల్చారని అన్నారు. జీరో వడ్డీ రాయితీలు, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ రావటం లేదని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు అటుంచి కనీస మద్దతు ధర కూడా అందడం లేదన్నారు. వ్యవసాయ ఖర్చులు పెరిగి గిట్టుబాటు కావటం లేదన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల రామకోటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టే దురాలోచనతోనే పాలక ప్రభుత్వాలు వ్యవసాయాన్ని గిట్టుబాటు కాకుండా చేస్తున్నాయని ఆరోపించారు. రైతులు భూములు అమ్ముకోరని, ఇక పథకం ప్రకారం కేంద్రం ప్రభుత్వం కార్పొరేట్ విధానాలు అమలు చేస్తున్నదని ఆరోపించారు. వ్యవసాయాన్ని కాపాడుకునేందుకు సంయుక్త కిసాన్ మోర్చా ఆందోళనకు పిలుపుచ్చిందని అన్నారు. ఆ పిలుపులో భాగంగా ఈనెల 26న దేశవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహించాలని నిర్ణయించిందని చెప్పారు. సమస్యలతో సతమతం అవుతున్న రైతులు ధర్నాలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చింతల సుబ్బారావు, అంజయ్య పాల్గొన్నారు.

డిఇఒను కలిసిన అపుస్మా ప్రతినిధులు

డిఇఒ పురుషోత్తంకు సత్కారం

ప్రజాశక్తి - పర్చూరు

అపుస్మా అధ్యక్షులు తేళ్ల వెంకట రాము బాపట్ల డిఈఓ పురుషోత్తంను బాపట్లలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సత్కరించారు. ప్రయివేటు విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన డీఈఓతో చర్చించారు. అపార్ ఐడి గురించి ఆయన చర్చించినట్లు తెలిపారు. ఆయన వెంట అపుస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు తోటకూర విజయ్ భాస్కర్, అపుస్మా నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాదెండ్ల లక్ష్మయ్య చౌదరి పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన బస్సు షెల్టర్

పగుళ్లు ఇచ్చిన బస్సు షెల్టర్ స్లాబ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అద్దేపల్లి గ్రామంలో మత సామరస్యాన్ని నెలకొల్పే విధంగా ముస్లింల మసీదు, హిందూ దేవాలయం రెండు పక్క పక్కనే ఉండి ప్రజలను అబ్బురపరుస్తూ ఉంటాయి. ఈ రెండింటి సమీపంలో 20 ఏళ్ల క్రితం ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్సు షెల్టర్ నిర్మించారు. భట్టిప్రోలు, రేపల్లె నుండి తెనాలి వైపు వెళ్లే ప్రయాణికులకు ఈ బస్సు షెల్టర్ ఎంతో ఆసరా కల్పిస్తుంది. చావలి, పెరవలి, పెరవలిపాలెం, మూల్పూరు గ్రామాలతోపాటు పెనమర్రు, రావికంపాడు, అబ్బన గూడవల్లి గ్రామాల ప్రజలు నిత్యం బట్టిప్రోలుకు వస్తూ ఉంటారు. గతంలో అద్దేపల్లి చీరలకు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉండటంతో నిత్యం అద్దేపల్లి గ్రామానికి ఆయా ప్రాంతాల నుండి చీరల కొనుగోలుకు వస్తూ ఉండేవారు. వీటి దృష్ట్యా ఆనాడు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్మించిన షెల్టర్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. షెల్టర్‌పై పిచ్చి చెట్లు పెరిగిపోయి లోపలికి వెళ్లడానికి వీలులేని విధంగా తయారైంది. స్లాబు పగిలి హెచ్చులూడి పోతూ ప్రయాణికులు ఉండటానికి అవకాశం లేని విధంగా తయారైంది. ఇక్కడ నుండి ఆయా ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు షెల్టర్ సక్రమంగా లేకపోవడంతో ఆరు బయట ఎండలో బస్సు వచ్చేవరకు వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. నిత్యం ఈ ప్రాంతం నుండి వందల సంఖ్యలో ప్రయాణికులు బస్సు ప్రయాణం చేస్తుంటారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన బస్సు షెల్టర్ ప్రాముఖ్యతను గుర్తించి ఆర్టీసీ, స్వచ్ఛంద సంస్థలు, దాతలు సహకరించి మరమ్మత్తులు చేపట్టి ఇబ్బంది లేకుండా చూడాలని కోరుచున్నారు.

శిథిలావస్థకు చేరిన అద్దేపల్లి ఆర్టీసీ బస్టాండు

వన సమారాధనకు హాజరైన ఆర్యవైశ్యులు

ఆర్యవైశ్యుల వనసమారాధన

ప్రజాశక్తి - నగరం

మండల కేంద్రమైన నగరం గ్రామంలోని శ్రీ పక్కలమ్మ అమ్మవారి దేవస్థాన ఆవరణలో ఆర్యవైశ్య సంఘీల కార్తీక వన సమారాధన ఆదివారం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రచార అధ్యక్షులు పెర్ల నాగేశ్వరావు మాట్లాడుతూ గత 20ఏళ్ల నుండి వన సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో వన సమారాధన నిర్వహించడం ద్వారా ఆర్యవైశ్య సంఘీములు అందరూ ఒకచోట సమావేశం ఏర్పాటు చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు

వన సమారాధనకు హాజరైన రజక సంఘం నాయకులు

కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని డిగ్రీ కాలేజీ బైపాస్ రోడ్ వద్ద వేంచేసియున్న గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వద్ద రజక కార్తీక వనమహోత్సవ భోజనాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక అభివృద్ధి సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతిఏటా కార్తీకమాసంలో వనభోజన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తి ఏర్పాట్లు చేశారు. ఆహ్లాదకర వాతావరణంలో విస్తారమైన చెట్ల నీడలో కుటుంబ సమేతంగా కూర్చొని భోజనాలు చేశారు. రజక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెద్దలు, కార్యనిర్వాహకులు భీమవరపు సుబ్బారావు, కొన్నె కోటేశ్వరరావు, తురకపల్లి శ్రీనివాసరావు, వసంత చెన్నకేశవరావు, స్వర్ణ వీర రాఘవులు సత్కరించారు.

కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా అంజిబాబు

ప్రజాశక్తి - బాపట్ల

గంటా అంజిబాబు

బాపట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా గంటా అంజిబాబు నియమితులయ్యారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిల జాబితాలో గంటా అంజిబాబును నియమిస్తున్నట్లు ప్రకటించింది. అంజిబాబు నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సైబర్ నేరగాళ్ళ ఫోన్

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన బోయపాటి కృష్ణ, గుగ్గినేని హరి కృష్ణ, పోలిశెట్టి సుబ్బారావుకు సైబర్ నేరగాళ్ళ నుండి ఫోన్‌లు వస్తున్నాయి. కృష్ణ భార్య సునీత ఆధారాలతో కరణం సోమశేఖర్ అనే వ్యక్తి రుణం తీసుకున్నాడు. రుణం కట్టాలని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు పిర్యాదు చేసినట్లు కృష్ణ చెప్పాడు. ఫోన్ చేసిన వ్యక్తులు చెప్పడానికి వీలు కాని బూతులు తిడుతున్నారని పేర్కొన్నారు. వారిపై తగిన చర్యలు తీసుకొవాలని బాదితులు కోరుతున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి - బాపట్ల

పొన్నూరు మండలం ములుకుదురు గ్రామానికి చెందిన ఓ దళిత యువకుడు హత్యకు గురయ్యాడని ఆరోపిస్తూ ఆదివారం దళిత సంఘాల నాయకులు ములుకుదురు వద్ద జిబిసి రోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఆర్టిసి బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. బాపట్ల నుండి పొన్నూరు వైపు వెళ్లాల్సిన వాహనాలను కర్లపాలెం, చందోలు, సంగుపాలెం, కోడూరు మార్గం ద్వారా ప్రయాణించాల్సి వచ్చింది. దీంతో చీరాల, బాపట్ల నుండి గుంటూరు, విజయవాడ వెళ్లాల్సిన ఆర్టిసి బస్సులు ఆలస్యంగా నడిచాయని బాపట్ల ఆర్టీసీ అధికారులు తెలిపారు.

సోషల్ మీడియాలో పోస్టులపై కేసు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రెండు పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారనే కారణంతో తిరుమల కృష్ణ అనే వ్యక్తిపై రాంబట్లపాలెం గ్రామానికి చెందిన ఆలుమోలు దుర్గారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా, తప్పుడు పోస్టులు పెడితే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

గ్రామానికో బెల్టు షాపు.. మత్తులో యువత

- ముఖ్యమంత్రి మాటలు లెక్కచేయని అధికారులు
- అధికారుల ఉదాసీనతో బెల్ట్ షాపుల జోరు
- గ్రామానికో షాపు, అందుబాటులో మద్యం
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

ప్రజాశక్తి - అద్దంకి

ప్రభుత్వ నిబంధనలకు లోబడే మద్యం దుకాణాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బహిరంగంగా ప్రచార మాధ్యమాల్లో నిత్యం అధికారులకు సూచనలు చేస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలో ప్రభుత్వ టెండర్ల ద్వారా ఏడు మద్యం దుకాణాలు టెండరు దారులు దక్కించుకున్నారు. అయితే భవాని సెంటర్లో ఒక దుకాణం పేరుతో ఒక మహిళ బెల్ట్ షాపు బహిరంగంగా నిర్వహిస్తుంది. ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలను పరిశీలించేందుకు వెళ్ళినప్పుడు ఆ దుకాణం పేరుతో పెద్ద

అక్షరాలతో కనిపిస్తున్నప్పటికీ తొలగించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆ బోర్డు క్రింది ఒక బెల్ట్ షాప్ నడుస్తుంటే ఎక్సైజ్ అధికారులకు కనిపించలేదాని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూనే ఉన్నారు. బెల్ట్ షాపులపై కొరడా జులిపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ ఆచరణలో కట్టడి చేయడం లేదు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఒక మద్యం దుకాణం షాపింగ్ కాంప్లెక్స్, నివాస గృహాల మధ్యలో నిర్వహిస్తున్నారు. అక్కడ మందు బాబుల వీరంగంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ ముందు కొనుగోలు చేసి అక్కడే బహిరంగంగానే సేవించి నానా రకాలుగా ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులకు పిర్యాదు చేసినా పట్టినట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులకు ఆజ్యం పోసి యువతను చెడు వ్యసనాలకు బానిసలయ్యేలా మందును మంచినీళ్ల కన్నా తేలికగా అందేటట్లు వసతులు సమకూర్చారు. పట్టణంలో ప్రభుత్వ లైసెన్సులు పొందిన మద్యం దుకాణాలు ఎన్ని వాటి నిర్వహణ ఎవరు చేస్తున్నారు. మద్యం దుకాణాల పేర్లు స్వామి వారి పేర్లు పెట్టకూడదని జిఒ ఉన్నప్పటికీ స్వామి వారి పేర్లు పెట్టిన మద్యం దుకాణదారులపై ఎందుకు ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోలేదని, వాటికి అనుమతి ఏలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ల లోడింగ్‌లో వివాదం

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గుంటూరు గూడెం గ్రామస్తులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని ప్రవేశపెట్టటంతో ట్రాక్టర్లకు ఇసుక నింపే వ్యవహారంలో గ్రామస్తుల మధ్య వివాదం నెలకొంది. కొన్ని రోజుల క్రితం మండలంలోని పెదలంకలోని కాకులడంక ఇసుక రీచ్‌లో వేల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక తరలించాయి. ఈ ప్రాంతంలో ఇసుక తరలించటం వలన పంట పొలాలకు ముప్పు పొంచి ఉందని రైతులు భావించి ట్రాక్టర్లు వెళ్లకుండా రోడ్డుపై లోతుగా గాడి కొట్టడంతో ట్రాక్టర్లు నిలిచిపోయాయి. దీంతో అధికారులు కొల్లూరు మండలం జువ్వలపాలెం ఇసుక రిచ్ నుండి ఇసుక తరలించుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఇసుక కావలసినవారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నమోదు చేసుకుని ఇసుక రీచ్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే జువ్వలపాలెం రీచ్‌లో గతంలో ప్రభుత్వం ఇసుక వేలం పాట నిర్వహించారు. ఆ సమయంలో ఆ గ్రామంలోని దళితవాడ వాసులు మాత్రమే ఇసుక ట్రాక్టర్లకు లోడింగ్ చేసేవారు. ప్రస్తుతం అదే రీచ్ నుండి ఉచిత ఇసుక తరలింపుకు తమ మాత్రమే ఇసుక లోడింగ్ చేయాలని, బయట నుండి ఏ గ్రామస్తులు వచ్చిన ఒప్పుకునేది లేదంటూ అటకాయించారు. దీంతో ఇప్పటికే వరదల కారణంగా కూలీలకు వ్యవసాయ పనులు లేక ఉపాధి అందక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తాము కూడా ఇసుక లోడింగ్‌కు వస్తామని కిష్కిందపలెం దళితవాడ, జువ్వలపాలెం పంచాయతీ గుంటూరుగూడెంకు చెందిన దళితవాసులు, పెసర్లంక, చింతమోటు దళితవాసులు ఇసుక లోడింగ్ చేసేందుకు సిద్ధపడ్డారు. జువ్వలపాలెం దళితవాడ వాసులు ఒప్పుకోకపోవడంతో కిష్కిందపాలెం, గుంటూరుగూడెం గ్రామాల వద్ద ట్రాక్టర్ల ఇసుక రీచ్‌లోకి వెళ్లడానికి వీలు లేదంటూ అడ్డుకున్నారు. రోడ్డుకు అడ్డంగా ముళ్ళ కంప వేసి ట్రాక్టర్లను నిలిపేశారు. వందల సంఖ్యలో గ్రామస్తులు రహదారిపై బైఠాయించి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సమాచారం తెలుసుకున్న భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు ఎస్ఐలు ఘటన ప్రాంతానికి చేరుకొని సమస్య అడిగి తెలుసుకున్నారు. ఉచిత ఇసుక తరలింపుకు ఏ ఒక్కరైనా లోడింగ్ చేసుకునే హక్కు ఉందని, దీనిలో ఒక గ్రామస్తులు మాత్రమే లోడ్ చేయాలనే నిబంధనేమీ లేదని చెప్పారు. ఈ విషయాన్ని సోమవారం భట్టిప్రోలు, కొల్లూరు తహశీల్దారుల సమక్షంలో పరిష్కరించి అందరూ లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారు. దీంతో ప్రస్తుతానికి రహదారిపై కంపను తొలగించారు. చర్చల అనంతరం ప్రతి ఒక్కరికి ఇసుక లోడింగుకు అనుమతి లేకపోతే పూర్తిగా ట్రాక్టర్లను లంక గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటామని ఆయా గ్రామాల ప్రజలు వ్యాఖ్యానించారు.

ట్రాక్టర్లు రాకుండా అడ్డుగా వేసిన ముళ్ళకంప

వర్షపు నీటిని బయటికి తరలించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు పంచాయతీలో లోతట్టు ప్రాంతంగా ఉన్న 7, 8 వార్డుల్లో ఇప్పటికీ వర్షపు నీరు వెళ్లే మార్గం లేక పాచిపట్టి దుర్వాసన వస్తు న్నాయి. బయటకు తరలించి తమను కాపాడా లని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వార్డు ల సమీపంలో వెల్లటూరు ఛానల్ నిరంతరం ఉదృతంగా ప్రవహిస్తూ ఉండటంతో వర్షాలు లేన ప్పటికీ కాలువలో నుండి ఊట నీరు దిగి ఎల్లప్పుడూ నీటితో నిండి ఉంటున్నాయి. దీనితో పాటు అధిక వర్షాలు కురిసిన సమయంలో గ్రామంలో కొన్ని ప్రాంతాల నుండి వర్షపు నీరు ఈ ప్రాంతా ల్లోకి చేరి బయటకు వెళ్లే మార్గం లేక గృహాలను చుట్టు ముట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించడమే కాక అనారోగ్యానికి గురిచేస్తున్నాయని వాపోతున్నారు. ఈ 2 వార్డులు మాత్రమే కాకుండా అనేక లోతట్టు ప్రాంతాల్లో మురుగునీరు పారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఎక్కడికక్కడ నీరు నిల్వ ఉండి ప్రజలు దోమల వృద్ధుతి బలవుతున్నారు. దీంతో ఇప్పటికే గ్రామంలో ఫైలేరియా వ్యాధి వ్యాపించి అనేక మంది చికిత్స పొందుతూనే ఉన్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఈ లోతట్టు ప్రాంతాలపై చర్యలు తీసుకోవడం లేదు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఈ రెండు వార్డులు తోపాటు దళితవాడ ప్రాంతాల్లో నీటిని బయటకు తరలించేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో రెండు ఆయిల్ ఇంజన్లు కొనుగోలు చేసి

వర్షపు నీటిని పరిశీలిస్తున్న కార్యదర్శి శ్రీనివాసరావు

తద్వారా నీటి తరలింపును కార్యదర్శి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అద్దేపల్లి ఎస్టీ కాలనీ సమీపం లోని మురుగు గుంట వర్షపు నీరు నిల్వఉండి ఆకులు, అలములు కుళ్ళిపోయి దుర్వాసన వెద జల్లు తుంది. దీంతో అంటు వ్యాధులకు కారణం అవుతున్నాయని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధి కారులు పరిశీలనచేసి మాలకోడులోని మురు గునీటిని బయటకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని కోరుచున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోట శ్రీని వాసరావు మాట్లాడుతూ వర్షాలకు నిల్వ ఉన్న లోతట్టు ప్రాంతాల్లో మురుగు నీటిని బయటకు తరలి స్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అనేక ప్రాంతాల్లో సొంత యజమానులకు చెందిన చెరువులు ఇళ్ల మధ్య ఉన్నాయని వాటిలో నీటిని బయటకు తరలిం చేందుకు సాధ్యపడే పరిస్థితి కాదన్నారు. ఇప్పటికే గ్రామంలో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. మరోసారి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సొంత చెరువుల వలన ప్రజలకు అంటూ వ్యాధులు, అనారోగ్యం గురవుతున్నారని, దీనిపై తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని రాజుపాలెం ఎస్సి కాలనీకి చెందిన తమ్ములూరి నాగేశ్వరరావు (56) తన మనుమడి ఆరోగ్యం బాగోలేక పోవడంతో తన భార్యతో కలిసి బైకుపై మార్టూరులోని ఓ ప్రైవేట్ వైద్యుడి వద్ద వాళ్ళను దించి పెట్రోల్ పోయించుకుని తిరిగి హాస్పిటల్ వద్దకు వచ్చే క్రమంలో స్టేట్ బ్యాంకు సమీపంలో ఎదురుగా వస్తున్న కారు నాగేశ్వరరావు బైకుకు తగలడంతో క్రింద పడి అక్కడి కక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కారు ఆచూకీ కోసం సిసి ఫుటేజ్ పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ షేక్ సైదా తెలిపారు.

ఆనాటి జ్ఞాపకాలు మాటలకు అందవు

సమ్మేళనంలో మున్సిపల్ హైస్కూలు పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - బాపట్ల

ఐదు దశాబ్దాల పూర్వం చదువులమ్మ చెట్టు నీడలో గడిపిన మరపురాని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడంలో మధురానుభూతి మాటలకు అందనిదని జిల్లా అడిషనల్ ఎస్పీ పాండురంగ విఠల్ అన్నారు. మునిసిపల్ హై స్కూలులో 1973 – 74లో 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఓ ప్రైవేటు వసతి గృహంలో నిర్వహించారు. పూర్వ విద్యార్థి రోహిణి మహేష్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఎఎస్పి పాండురంగ విఠల్ మాట్లాడారు. నాటికి నేటికి విద్యా భ్యాసనలో విద్యార్థుల క్రమశిక్షణపై మాట్లాడారు. మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం రాజేశ్వరి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులకు, ప్రస్తుత విద్యార్థులకు ఎంతో మార్పు ఉందన్నారు. ఆ రోజుల్లో విద్యార్థిని ఉపాధ్యాయుడు దండిస్తే తల్లిదండ్రులు తమ పిల్లవాడి మంచి కోసమే చేశారనే వారు. నేటి తరం తల్లి దండ్రుల బాధ్యతా రహిత్యాన్ని ఆమె వివరించారు. గురువు చలమయ్య మాస్టారును పూర్వ విద్యార్థులు సన్మానించారు. పూర్వ విద్యార్థులు వారి 50ఏళ్ళ మధుర జ్ఞాపకాలు ఒకరిని ఒకరు పంచుకున్నారు. పిడి కత్తి శ్రీనివాసరావు, ఆనాటి అటెండర్ చిన్ని బోయిన సుబ్బారావును సన్మానించారు. కార్యక్రమంలో జూలగంటి ప్రసాద్, తిలక్, పాంచజన్య, తిమ్మరాజు సుబ్బారావు, బి వేణుగోపాల్, హనుమంతరావు, నాగవరపు నాగేశ్వరరావు, రషీద్, హరి ప్రకాష్, చలమయ్య, రోశయ్య పాల్గొన్నారు.

మునిసిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు

పంగులూరు - చిలకలూరిపేట బస్సును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు – చిలకలూరిపేట ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ బస్సు లేకపోవడం వలన చిలకలూరిపేట వైపు నుంచి వచ్చే వివిధ గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. చిలకలూరిపేట నుండి పంగులూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసు గత 40ఏళ్ల నుండి ఉంది. మొదట్లో చిలకలూరిపేట నుండి ముప్పవరం మీదుగా పంగులూరు వచ్చేది. ఆ తరువాత కాలంలో చిలకలూరిపేట నుండి జాతీయ రహదారిపై కోనంకి దాటిన తర్వాత కోలలపూడి, బొల్లాపల్లి, కొండ మంజులూరు, కోటపాడు మీదుగా పంగులూరుకు చాలా కాలం నడిపారు. చిలకలూరిపేట నుండి వివిధ పనులకు వెళ్లిన ప్రయాణికులు చివరి ట్రిప్పు బస్సుకు వచ్చేవారు. ఈ గ్రామాల ప్రజలకు ఈ బస్సు ఎంతో సౌకర్యవంతంగా ఉంది. కరోనా సమయంలో అధికారులు ఆ బస్సును నిలిపివేశారు. అప్పటి నుండి పునరుద్ధరించలేదు. ఈ గ్రామాల మీదుగా వచ్చే బస్సు ఇది ఒక్కటే కావడం వల్ల, దానిని ఆపివేయటంతో ప్రయాణికులు యాతన పడుతున్నారు. కరోనా ముగిసిన తరువాత ఒంగోలు నుండి పంగులూరుకు బస్సులు నడుస్తున్నాయి. అద్దంకి – ఇంకొల్లు బస్సులు ఎప్పటిలాగే నడుస్తున్నాయి. ఈ రూట్లో బస్సు నడపాలన్న ఆలోచన అధికారులు చేయట్లేదు. బస్సు లేకపోవడంతో ప్రయాణికులు అధిక చార్జీలు చెల్లించి ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. చీరాల నుండి పంగులూరు, బూదవాడకు కరోనాకు ముందు ఆర్టీసీ బస్సు నడిచింది. అధికారులు ఆ బస్సును కూడా నిలిపివేశారు. అద్దంకి నుండి పంగులూరు, ఇంకొల్లు, పర్చూరు మీదుగా విజయవాడకు ఎక్స్‌ప్రెస్ బస్సు నడిచేది. ఆ బస్సు అధికారులు నిలిపివేశారు. ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను గమనించి ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

పేరాల ఎఆర్ఎం ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పవని భానుచంద్ర మూర్తి, ఈపురుపాలెం జెడ్పి ఉన్నత పాఠశాల్లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గోనేళ్ళ శేష వరలక్ష్మి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. భానుచంద్రమూర్తి రెండు దశాబ్దాలుగా వివిధ పాఠ్య పుస్తకాల రచయితగా సేవలు అందిస్తున్నారు. అనువాదకులుగా, వివిధ ప్రభుత్వ కార్యక్రమాల శిక్షణకు సంబంధించిన మాడ్యూల్ రచయితగా కొనసాగు తున్నారు. భానుచంద్రమూర్తి 24ఏళ్లుగా విజ్ఞానశాస్త్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ – కంటెంట్ రూపకల్పన చేశారు. నేషనల్ గ్రీన్‌కోర్ పర్యావరణ అవగాహన కోసం అనేక ర్యాలీలు నిర్వహించారు. నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఏ వన్ కన్వెన్షన్ సెంటర్లో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో అవార్డు అందుకోనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఇరువురు ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల సిబ్బంది, అధికారులు, బంధువులు, మిత్రులు అభినందించారు. మరిన్ని అవార్డులు అందుకోవాలని కోరారు.

పవని భాను చంద్రమూర్తి

గోనేళ్ళ శేష వరలక్ష్మి

కళాకారుడు మిద్దెబోయినకు సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

పుట్టంరాజు బుల్లెయ్య, రామల క్ష్మమ్మ కళా పురస్కార సభ ఘనంగా పట్టణంలోని మారంవారి సేవా సదన్‌లో ఆదివారం నిర్వహించారు. గాడేపల్లి దివాకర దత్తు అధ్యక్షత వహించారు. అద్దంకి శ్రీరామ్మూర్తి, బండారు రామారావు, పుట్టంరాజు శంకరరావు, అద్దంకి మాణిక్యాలరావు, మిద్దెబోయిన ఆంజనేయ రాజు వంటి రచయితలు, నటులు తమ నటనా వైదుష్యంతో, రచనా శక్తితో అద్దంకి ప్రాంతానికి ఖ్యాతిని తెచ్చారని ప్రశంసించారు. రంగస్థల రంగానికి ఎనలేని ఖ్యాతి తెచ్చిన వారిలో ఆంజనేయ రాజు ఒకరని పేర్కొన్నారు. పురస్కార ప్రదాత పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి మాట్లాడుతూ కళే దైవంగా, జీవనోపాధిగా బ్రతుకు వెళ్లదీసిన కళాకారులను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. 'ఒకప్పుడు బండ్లు కట్టుకుని వచ్చి తెల్లవార్లు డ్రామాలు చూసే రోజులు ఉండేవని, ఇప్పుడు అలాంటి రోజుల మళ్లీ రావాలంటే సమాజం తన బాధ్యతని గుర్తించుకోవాలని డాక్టర్ యు దేవపాలన అన్నారు. పలువురు వక్తలు మిద్దెబోయిన కళారంగ సేవలను పరిచయం చేశారు. మిద్దెబోయిన ఆంజనేయ రాజుకు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ కళా పురస్కార ద్రవ్యం రూ.5వేల నగదు, పట్టు బట్టలు, జ్ఞాపికను పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, శైలజ అందించి ఘనంగా సత్కరించారు. లక్కరాజు శ్రీనివాసరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంజనేయ రాజు మాట్లాడుతూ ట్రస్టుపక్షాన రాష్ట్రంలోని మహామహులైన కళాకారులను సత్కరిస్తున్నారని అన్నారు. చప్పిడివీరయ్య, చుండూరి మురళీసుధాకరరావు, మలాది శ్రీనివాసరావు, పిసిహెచ్ కోటయ్య, తన్నీరు నాగేశ్వరరావు, ఆర్‌వి రాఘవరావు, మూర్తి, ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాదు పాల్గొన్నారు.

మిద్దెబోయినను సన్మానిస్తున్న పుట్టంరాజు దంపతులు

చిన్నారులకు అన్నదానం

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక జివికెసి స్వామి దయానంద సేవాశ్రమం నందు కత్తుల రాఘవమ్ లూసీ జ్ఞాపకార్థం బి పుష్పకుమారి చిన్నారులకు ఆదివారం భోజనం ఏర్పాటు చేశారు. చిన్న వయసులో కష్టపడి చదువుకుంటే పెద్దయ్యాక ఆ కష్టాలకు తగ్గ ఫలితం పొందవచ్చని చెప్పారు. అన్నయ్య వెంకటేశ్వరరావు, వదిన, చిన్ననాటి సహ విద్యార్థులైన పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, సెక్రెటరీ సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, సేవక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మి, వీరమ్మ, కృష్ణ పాల్గొన్నారు. డీఎస్పీ బి సీతారామయ్య భార్య బి పుష్ప కుమారి మాట్లాడుతూ తన తల్లి రాఘవమ్మ తిథి సందర్భంగా చిన్నారులతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఇటీవల చిన్నారులకు అందజేసిన పరుపులకు గలీబులు కుట్టించి పంపుతామని చెప్పడం ఆనందంగా ఉందని సుబ్బారావు అన్నారు.

చిన్నారులతో పట్టబద్రుల సంఘం ప్రతినిధులు

సలగలను అభినందిస్తున్న ఎంపి టి కృష్ణ ప్రసాద్

సలగలకు సుముచిత స్థానం

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర బాబుకు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్‌గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సముచిత స్థానం కల్పించారని పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో సలగల రాజశేఖర్‌బాబును ఆయన కలిసి అభినందించారు.. పార్టీని నమ్ముకుని గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి భీమా లీలా కృష్ణ, పఠాన్ రాజేష్ పాల్గొన్నారు.

పాలసేకరణ కేంద్రం ప్రారంభిస్తున్న అనగాని శివప్రసాద్

సంఘం డెయిరీ పాల సేకరణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని చిన అరవపల్లి గ్రామంలో సంగం డైయిరి పాల సేకరణ కేంద్రాన్ని టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. సంఘం డైరీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంగం డైయిరి డైరెక్టర్ ఎస్‌వికె ప్రసాద్ (బుజ్జి), జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, టిడిపి నాయకులు తాత ఏడుకొండలు, దేవగిరి రవిశంకర్, మురళీధరరావు, జి మురహరరావు, ఆర్ మహేష్, దేవగిరి శంకర్, సాయి, సర్పంచ్ లోయ బాబు, నాంచారయ్య పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన పొగడద%శీ%ద పుల్లయ్య గత నెల 16న ఇంటి నుండి వెళ్లిపోయాడని, తిరిగి రాలేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. నాయుడు సామాజిక వర్గానికి చెందిన 32ఏళ్ల పొగడదండ వెంకటేశ్వర్లు ఇంటి నుంచి బయటకు వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాలేదు. తప్పిపోయిన వ్యక్తి ఫోన్ చేసి తాను వరంగల్‌లో ఉన్నానని, ఆ తర్వాత గూడూరులో ఉన్నానని, ఆ తర్వాత తిరుపతిలో కూడా కనిపించగా తిరిగి రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడ్డటంతో కుటుంబ సభ్యులు ఆదివారం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఓటరు జాబితా ప్రచురణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరు, నూతలపాడు, చెరుకూరు, రామణాయపాలెం, సచివాలయల్లో సాగునీటి సంఘాల ఓటరు జాబితా ఆదివారం ప్రచురించారు. సంబంధిత గ్రామాల్లోని రైతులు ఓటర్ జాబితా చూసుకుని ఏమైన అభ్యంతరాలు ఉంటే 11, 12 తేదీల్లో తెలియ చేయాలని తహశీల్దారు పి బ్రహ్మయ్య కోరారు. 13న తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు.

నవంబర్ 30, డిసెంబర్‌లో ఒకటో తేదీల్లో

సిపిఎం బాపట్ల జిల్లా ప్రథమ మహాసభలు

- జిల్లా కార్యదర్శి గంగయ్య
- లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

సిపిఎం బాపట్ల జిల్లా ప్రథమ మహాసభలు నవంబర్ 30, డిసెంబర్ ఒకటో తేదీల్లో స్థానిక ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తెలిపారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం జిల్లా ప్రథమ మహాసభల లోగోను ఆదివారం ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లా డుతూ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా సాంప్ర దాయంగా కమ్యూనిస్టు ఉద్యమాలు, పోరాటాలు నడిచిన ప్రాంతన్నారు. అమరవీరులు చివుకుల శేషశాస్త్రి, మాకినేని బసవ పున్నయ్య, మోటూరు హనుమంత రావు, కొరటాల సత్యనారాయణ, కొల్లా వెంకయ్య లాంటి కమ్యూనిస్టు యోధులు ఈ ప్రాంతం వారే కావడం విశేషమన్నారు. వారి వారసత్వాన్ని స్మరించుకుంటూ ప్రస్తుతం ఉన్న ఉద్యమాన్ని సమీక్షించుకుని, భవిష్యత్తు కర్తవ్యాల రూపొందించడం కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బిజెపికి తగిన మెజార్టీ ఇవ్వలేదని, ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం ఏర్పడి, గత ఆర్థిక విధానాల్నే దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు. కార్పొరేట్ల కోసం జెమిలి ఎన్నికలు అంటూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందన్నారు. సనాతన ధర్మం పేరుతో హిందుత్వాన్ని ప్రజలపై రుద్దడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలపై సిపిఎం రాజీలేని పోరాటం నడుపు తుందన్నారు. రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని జరిగిన ఉద్యమాల్లో సిపిఎం ముందుంటుందన్నారు. భవిష్యత్తులో బాపట్ల జిల్లా సమగ్ర అభివృద్ధికి, తీరప్రాంత అభివృద్ధికి, రైతాంగ సమస్యల పరిష్కారం, నల్లమడ వాగు సమస్య పరిష్కారం, సూర్యలంక పర్యటక అభివృద్ధిపై ఈ మహాసభ అనేక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. లోగో ఆవిష్కరణలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, సిహెచ్.మజుందర్, నాయకులు పి.కొండయ్య, శరత్, కె.నాగేశ్వరావు, టి.సుభాషిణి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ, బాబు పాలనలో ప్రజలపై భారాలు

- పెట్టుబడిదారులకు వరాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలో వచ్చిన తరువాత సామాన్య ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తూ పెట్టుబడిదారులకు వరాలు కురిపిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మండల పరిధిలోని మంగమూరులో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో ఆదివారం సిపిఎం ఏడవ మండల మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ మూడోసారి వరుసగా అధికారంలోకి వచ్చిన మోడీకి పార్లమెంట్లో సంపూర్ణ మెజారిటీ లేదని తెలిపారు. అయినప్పటికీ దేశ సంపదను అంబానీ అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేస్తున్నారని ధ్వజ మెత్తారు. దేశ రాజ్యాంగానికి తిలోదాకాలిచ్చి మతతత్వాన్ని ప్రేరేపిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. వక్ఫ్‌బోర్డు మరియు క్రిమినల్ చట్టాలలో సవరణలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలోని మేధావి వర్గంపై దేశద్రోహం కింద నేరం మోపి వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారనివిమర్శించారు. బిజెపితో స్నేహం చేసేవారిని ముక్కలు చేసి చివరకు వారికి ఉనికి లేకుండా చేస్తున్నారని తెలిపారు. బిజెపితో స్నేహం చేస్తున్న మన రాష్ట్రంలోని టిడిపి జనసేన పార్టీలు ఆలోచించాలని హనీఫ్ హితవు పలికారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజలకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం వేశారన్నారు. ట్రూఅప్ ఛార్జీలను గత ప్రభుత్వం వల్లే వేసామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైనది కాదన్నారు. జెపి మెప్పు పొందడం కోసమే తిరుపతి లడ్డూ వ్యవహారం తెరమీదకు తెచ్చారన్నారు. సనాతన ధర్మం అంటే దళితులను అంటరానివారుగా దూరంగా పెట్టడం, సతీ సహగమనంపేరుతో దురా చారాలను అమలు చేయడమా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కమ్యునిస్టుల పాత్ర లేకుండా సమాజం ముందుకు సాగదన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వాన చైనా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తున్నదన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాల పాలనలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. మహాసభకు ముందుగా పార్టీ జండాను సీనియర్ నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. సభకు నెరుసుల వెంకటేశ్వర్లు బంకా పద్మ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సభలో సంతాప తీర్మానాన్ని కిలారి పెద్దబ్బాయి ప్రవేశ పెట్టారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శిసభ్యులు షేక్ మాబు, మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

జండాను ఆవిష్కరిస్తున్న అబ్బూరి వెంకటేశ్వర్లు

భైరవకోనలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనలో పర్యాటకులు ఆదివారం సందడి చేశారు. కార్తీక మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో భైరవకోనకు విచ్చేశారు. అక్కడి జలపాతం వద్ద స్నానాలు చేసి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి నాయకుడు వై.సుబ్బారెడ్డి సోదరుడు వై. భద్రారెడ్డి భైరవకోనను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రారెడ్డి వెంట వైసిపి మైనార్టీ నాయకుడు షేక్ బుజ్జి ఉన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణారెడ్డి భక్తులకు వసతి సౌకర్యాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అన్నదాన భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణం నెహ్రూ బజారులోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో పేదలకు నిత్యాన్నదానం చేపట్టాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా నిత్యాన్నదానం కోసం అవసరమైన భవన నిర్మాణానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతల మీదుగా ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ఈ పాటికే బీదలకు, సాధువులకు నిత్య అన్నదానం చేపట్టిన ఆలయ కమిటీని అభినం దించారు. అన్నదానంలో తృప్తి ఉంటుందన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు దాతలు కూడా సహకరించాలన్నారు. నిత్య అన్నదానం శాశ్వతంగా చేపట్టేందుకు ప్రత్యేక భవనం అవసరమన్నారు. తాజాగా శంకుస్థాపన చేసిన భవనం త్వరగా పూర్తి చేయాలని కమిటీ నిర్వాహకులను కోరారు. ఆలయ అభివృద్ధిలో తమవంతు కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. భూరి విరాళం అందించిన దాతలను ఈ సందర్భంగా సత్కరించారు. శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ కార్యదర్శి గోపాలుని హరిహరరావు, అధ్యక్షుడు పేరం సత్యనారాయణల సారధ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి.కృష్ణారావు, ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు నూకాని వెంకటరమణ, అగ్ని పత్రిక అధినేత కె.రామకృష్ణ, ఆలయ కమిటీ కోశాధికారి పివిఎల్ఎస్‌వి.నాగరాజు, ఉపాధ్యక్షుడు రామడుగు వెంకట నాగగోపి, అదనపు కార్యదర్శి చల్లా పవన్‌కుమార్, సకలా నరసింహులు, ఆలయ యూత్ అధ్యక్ష కార్యదర్శులు గోపాలుని కృష్ణమోహన్, షేక్ కరీంబాషా, ఆలయ మేనేజర్ సతీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

రైతుల సంక్షేమమే ధ్యేయం

- రైతు బజార్లను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా వ్యవసాయ, వాణిజ్య మరియు మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్‌బాబు

ముఖాముఖి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ, వాణిజ్య మరియు మార్కెటింగ్ శాఖ అధికారి కె.రమేష్‌బాబు తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు, రైతుల సంక్షేమ కోసం జిల్లా వ్యవసాయ, వాణిజ్య మరియు మార్కెటింగ్ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి రమేష్ బాబు ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆయన మాటాల్లోనే..

రైతు బజార్లను సద్వినియోగం చేసుకోవాలి

కూరగాయలు, ఆకుకూరలు పండించే రైతులు తమ ఉత్పత్తులను తామే నేరుగా విక్రయించుకునేందుకు జిల్లా కేంద్రమైన బాపట్లలో ఇటీవల రైతుబజారును ప్రారంభించారు. రైతుబజారులో మొత్తం 43 షాపులు ఉన్నాయి. రైతులకు ఉచితంగా షాపులను కేటాయిస్తారు. రెవెన్యూ, ఉద్యానశాఖ అధికారుల ద్వారా రైతువారీ ధ్రువీకరణ పత్రం పొందాల్సిఉంది. స్వయం సహాయక సంఘాలు, వికలాంగులకు కూడా నిబంధనల మేరకు షాపులు కేటాయిస్తారు. రైతులు, ప్రజలు రైతు బజార్లను సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లాలో 8 వ్యవసాయ మార్కెట్ కమిటీలు

జిల్లాలో బాపట్ల, చీరాల, అద్దంకి, పర్చూరు, సంత మాగులూరు,వేమూరు, రేపల్లె, కూచినపూడిలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. జిల్లాలోని చెక్‌పోస్టులు, ట్రేడ్ లైసెన్సుల ద్వారా జిల్లా మార్కెటింగ్ శాఖకు ప్రధానంగా ఆదాయం సమకూరుతుంది. జిల్లాలో 28 చెక్‌పోస్టులు ఉన్నాయి. వాటి ద్వారా ఏటా రూ.7 కోట్ల మేర వసూళ్లు అవుతున్నాయి. ఈ ఏడాది రూ.28 కోట్లు మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యం కాగా ఇప్పటి వరకూ రూ 26.50 కోట్ల మేర ఫీజు వసూలు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.28 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంటారు. వాస్తవంగా ఈ ఏడాది మార్కెట్ ఆదాయం పెరగాల్సి ఉంది. మిచాంగ్ తుపాను కారణంగా పంట నష్టం జరిగి ఆదాయం తగ్గింది. 8 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో 66 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ ఉన్న గోదాములు ఉన్నాయి. 5 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ ఉన్న గోదాములు ఉన్నాయి. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఆరబెట్టుకునేందు కోసం 20 ఓపెన్ ప్లాట్‌ఫారాలు అందుబాటులో ఉన్నాయి.రైతులు తమ ధాన్యాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల్లో ఆరు నెలల పాటు నామ మాత్రపు రుసుం చెల్లింపులతో నిల్వ ఉంచుకునే అవకాశం ఉంది.

45 గోదాముల నిర్మాణాలు

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పరిధిలో రైతుల కోసం బహుళప్రయోజనాల గోదాముల నిర్మాణాలు జరుగుతున్నాయి. తొలి విడతగా 45 గోదాముల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. గోదాముల నిర్మాణాలు జిల్లా మార్కెటింగ్ శాఖ ఇంజినీరింగ్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఒక్కొక్క గోదాము రూ.40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకూ 25 గోదాములు నిర్మాణాలు పూర్తి అయ్యింది. వాటిని జిల్లా సహకార శాఖకు అప్పజెప్పారు. మిగిలిన 20 గోదాముల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. పాత గోదాములకు మరమ్మతులు నిర్వహించేందుకు గతంలోనే రూ.5 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించి టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో గోదాముల మరమ్మతులు చేపట్టలేదు. అన్ని గోదాములకు మరమ్మతులు జరపాలని రాష్ట్రప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు.

ప్రజాశక్తి 5
సోమవారం 11 నవంబర్ 2024

పనులు సాగక.. పూట గడవక..

- ఇసుక లేక నిలిచిన భవన నిర్మాణాలు
- ఉపాధి కోల్పోతున్న కార్మికులు
- బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఇసుక కొరత కారణంగా పనులేక భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. పని కోసం పలు ఇబ్బందులు పడుతున్నారు. భవన యజమానులు పిలుస్తారని ఆశగా ఎదురు చూసి పని లేక ఇంటి బాట పడుతున్నారు. పూట గడవక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సి వస్తోంది.

ప్రభుత్వం ఓ పక్క ఉచిత ఇసుకను అమలు చేస్తున్నామని చెబుతుండగా మరో పక్క యర్రగొండపాలెం ప్రాంతంలో ఇసుక అమ్మకాలు మరింత ప్రియంగా ఉంది. దీంతో భవన నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. తాపీ మేస్త్రీ నుంచి కూలీల వరకూ పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్ ఇసుక ధర రూ.6 వేల నుంచి రూ.8,500 వరకూ విక్రయిస్తున్నారు. దీంతో అత్యవసర పనులు ఉన్న భవన నిర్మాణాలకే ఇసుకను కొనుగోలు చేస్తున్నారు. మిగిలిన వారు పనులు నిలుపుదల చేశారు.

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల, పెద్దారవీడు 3,500 నుంచి 4, 000 మంది భవన నిర్మాణ కార్మికులు ప్రతిరోజు పని కోసం ఎదురు చూస్తున్నారు. పనికి పిలిచేవారు లేకపోవటంతో నిరాశతో వెను తిరగాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు కూడా లేకపోవడంతో వ్యవసాయ

భవన నిర్మాణ పనుల్లో కార్మికులు

భవన నిర్మాణ పనుల్లో మహిళా కార్మికులు

పనులకు కూడా వెళ్లలేక భవన నిర్మాణ పనులు దొరకక, ఇతర పనులు చేయలేక కార్మికులు ఆవేదన చెందుతున్నారు. భవన నిర్మాణ రంగంలో దాదాపు 35 రకాల పనులు చేసేవారున్నారు. తాపీ మేస్త్రీకి రూ.900, కార్మికులకు రూ.600 కూలి ఉంటుంది. నెలంతా పని చేస్తేనే వీరికి ఇల్లు గడుస్తోంది. ఇసుక లేక గత ఐదు నెలలుగా నిర్మాణ రంగం పూర్తిగా నిలిచిపోయింది. దీంతో పనుల్లేక కార్మికులు రోడ్డున పడిన పరిస్థితి ఉంది.

బ్లాక్ మార్కెట్లో ఇసుక దొరుకుతున్నా..

బ్లాక్ మార్కెట్లో ఇసుక విక్రయాలు కొనసాగుతున్నా ధరలు చూస్తే గుండె గుభేల్ మంటుంది. మూడు నెలల క్రితం వరకూ పది చక్రాల లారీ ఇసుక రూ.18 వేల నుంచి రూ.20 వేలు వరకూ ఉండేది. ఇప్పుడు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకూ ధర పలుకుతోంది. మొన్నటి వరకూ టన్ను ఇసుక రూ.750 ఉండగా ప్రస్తుతం రూ.1400 పలుకుతోంది. ట్రాక్టర్ ఇసుక రూ. నాలుగు వేలు ఉండేది కాస్తా రూ. ఎనిమిది వేలకు చేరింది. బ్లాక్ మార్కెట్లో ఇసుక కొనుగోలు చేయాలంటే చుక్కలు కన్పిస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఉచిత ఇసుక పాలసీని రద్దు చేసి కొత్త పాలసీ ప్రకటించడంలో జాప్యం చేయడంతో భవన నిర్మాణ రంగంలో పని చేసే కార్మికులు నెలలు తరబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ అదే పరిస్థితి నెలకొంది. ఇంత పెద్దఎత్తున ఉపాధి పొందే రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అప్పుల పాలవుతున్నాం

చిరదల నాగేష్, భవన నిర్మాణ కార్మికుడు

యర్రగొండపాలెం ప్రాంతంలో ఉపాధి పనులు లేవు. వ్యవసాయ పనులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. ఇసుక దొరకకపోవడంతో భవన నిర్మాణ పనులు సాగడం లేదు. ఫలితంగా కార్మికులకు ఇల్లు గడవడం కష్టంగా మారింది. పిల్లల చదువులకు అప్పులు చేయాల్సి వస్తోంది. కొత్త ప్రభుత్వంలో పనులు దొరుకుతాయని ఆశ పడితే ఈ ప్రభుత్వంలో కూడా పనులు సాగక పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇసుక సరఫరా లేక అవస్థలు

జినుకూటి లింగయ్య, భవన నిర్మాణ కార్మికుడు

ఇసుక సరఫరా లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులకు అవస్థలు తప్పడం లేదు. భవన నిర్మాణ రంగంలో దాదాపు 35 రకాల పని వారు ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం పనులు లేక పోవడంతో వారికి కుటుం బాలు గడవడమే కష్టంగా మారింది. వెంటనే ఇసుక సరఫరా చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలి.

ఇంటి అద్దె కూడా కట్టలేక పోతున్నాం

పరిమి కోటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికుడు,

ఇసుక లేక భవన నిర్మాణ రంగ కార్మికులకు పని లేకుండా పోయింది. ఐదు నెలలుగా పని లేకపోవడంతో ఇంటి అద్దె సైతం కట్టలేని దుస్థితి నెలకొంది. ఇసుక లేని కారణంగా పనులు ఏలక కుటుంబ జీవనం ఇబ్బందిగా మారింది. అప్పులు చేసి జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

18న సచివాలయాల వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సిపిఐ రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న గ్రామ, వార్డు సచివాలయాల వద్ద నిర్వహిస్తున్న ఆందోళనను జయప్రదం చేయాలని సిపిఐ నగర నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఐ కార్యాలయం మల్లయ్యలింగం భవన్‌లో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో టిడ్కో ఇళ్ళు, ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు. పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలం .గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిల బెట్టుకోవాలన్నారు.లబ్బిదారుడు ఇల్లు కట్టుకునేందుకు రూ. 5లక్షలు, సిమెంట్ .ఇసుక, ఇనుము. ఇటుక ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచామని చెప్పి నేడు మాట మార్చి ప్రజలపై రూ.18వేల కోట్ల భారాలు మోపడం, విద్యుత్ ఛార్జీలు పెంచడం సరైనది కాదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలన్నారు. టిడ్కో ఇళ్ళ కోస కార్పొరేషన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని డబ్బు చెల్లించిన వారందరికీ ఇళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 18న ఒంగోలు నగరంలో ఇల్లు లేని పేదలు ఆయా ప్రాంతాలలోని సచివాలయాలలో వ్యక్తిగత అర్జీలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు. ఇన్సాఫ్ నాయకులు ఎం.ఎ.సలార్, భవన నిర్మాణ రంగ నాయకుడు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీరభద్రాచారి

ఉపాధి హామీ పనులపై పవన్ కళ్యాణ్ హామీ

సర్పంచుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరభద్రాచారి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉపాధి హామీ పనుల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు సర్పంచులు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఉప ముఖ్యమంత్రి సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న మంత్రి మాటలు నేడు కార్యాచరణ దిశగా సాగుతున్న పరిస్థితులు పంచాయతీరాజ్ ప్రతినిధులలో విశ్వాసం కలిగిస్తున్నాయన్నారు.సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. గత గురువారం మంత్రి పవన్ కళ్యాణ్‌తో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి స్పందించిన తీరు మరింత విశ్వాసాన్ని పెంచిందన్నారు. అనేక సమస్యల పరిష్కారానికి సుముఖత వ్యక్తం చేసిన మంత్రి రాష్ట్రంలో ఉపాధి హామీ పనుల నిర్వహణలో గత ప్రభుత్వ విధానాలను పరిశీలించి అవినీతిని అరికట్టేందుకు, పథకాన్ని పంచాయతీల పర్యవేక్షణలో నిర్వహించేందుకు సత్వర చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వీరభద్రాచారి తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామ స్వరాజ్య సాధన దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం శుభ పరిణామమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బట్టు రాము యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు

104 ఉద్యోగులను బానిసలుగా చూస్తున్న యాజమాన్యం

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు విమర్శ
- కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అరబిందో యాజమాన్యం 104 ఉద్యోగులను బానిసలుగా చూస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు విమర్శించారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ 104 ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కనీస వేతనాలు, గత ప్రభుత్వం అంగీకరించిన స్లాబ్ సిస్టం అమలు చేయలేదన్నారు. ఉద్యోగ ులకు అమలు చేసే పిఎఫ్,ఇఎస్ఐలో యాజమాన్యం వాటా కట్టకుండా మోసం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆ సొమ్మును రికవరీ చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే కొత్త ఉద్యోగాలలో 104 ఉద్యోగులకు వెయిటేజ్ ఇచ్చి ప్రభుత్వమే సర్వీస్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి రక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే ఉద్యమం ఉధతం చేస్తామని ఆయన హెచ్చరించారు. యూనియన్ కార్యదర్శ కె.రవివర్మ మాట్లాడుతూ గత నెలరోజులుగా వివిధ పద్ధతిలో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం, అరబిందో యాజమాన్యం స్పందించటం లేదన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి శ్రీధర్ రెడ్డి, కన్వీనర్స్ నరేంద్ర, సుబ్బయ్య, శ్రీకాంత్, ఉదయభాస్కర్ ,వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధులు శ్వేత, స్వాతి ,పావని, 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో టిడిపి నాయకులు

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరం, 37వ డివిజన్ చెన్నకేశవ స్వామి, ఎన్‌టిఆర్ పార్కు వద్ద ఐ టిడిపి టీమ్, బూత్ ఇన్‌ఛార్జుల ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 500 మందికి సభ్యతం నమోదు చేవారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ అధ్యక్షుడు మేడికొండ మోహన్‌రావు, బూత్ ఇన్‌ఛార్జులు ఆలా నరసింహారావు, పోటు పద్మ, నిడమానూరి పావని, బెజవాడ మురళీకష్ణ, నాయకులు హరిబాబు, మల్లికార్జున,.టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో...

29వ డివిజన్‌లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగు నాడు రాష్ట్ర అంగన్‌వాడీ, డాక్రా కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి, 28వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర ఆధ్వర్యంలో ఐ టిడిపి సభ్యులు సుమారు 400 సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బుంగి విజయలక్ష్మి, డీలక్స్ మస్తాన్, ఆటో మస్తాన్, సయ్యద్ రబ్బానీ, షేక్ సుభానీ, ఐనాబత్తిన వెంకటేష్, వలీ, నాగలింగేశ్వరరావు. టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.